

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం, 25 జూన్ 2025

8 పేజీలు


# కౌలు,పాడి రైతుల రుణాలు మంజూరులో ప్రాధాన్యత ..

- పోలవరం నిర్వాసితుల ప్రాంతాల్లో కొత్త బ్యాంకు బ్రాంచిలు
- బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కౌలు,రైతులకు,ఉద్యానవన పంటలకు, పాడి రైతులకు రుణాలు మంజూరులో అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి బ్యాంకర్లను ఆదేశించారు.మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో బ్యాంకర్ల సమావేశం జరిగింది.ఈసమావేశంలో వ్యవసాయ రుణాలు,పిఎం సూర్యఘర్, ఎస్‌హెచ్‌జి బ్యాంకు లింకేజి, పిఎం స్వానిధి, పిఎం విశ్వకర్మ, తదితర పథకాల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్‌కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కోకో ఆయిల్ ఫామ్‌కు సంబంధించి పోస్ట్‌హార్వెస్టింగ్, ప్లాట్‌ఫామ్ నిర్మాణాలు, తదితరాలకు సంబంధించి సబ్సిడిపై రుణాలు అందించడంలో బ్యాంకర్లు ముఖ్యపాత్ర పోషించాలన్నారు. చిన్న, మధ్యతరహా పుడ్ ప్రోసెసింగ్ 100యూనిట్లు నెలకొల్పేలక్ష్యంగా డిఆర్డిఏ,మెప్మా,బ్యాంకర్ల సమన్వయంతో పనిచేసి యూనిట్లు త్వరితగతిన స్థాపనకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మినీ రైస్ మిల్లులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే 50 యూనిట్ల స్థాపనకు అందిన ధరఖాస్తులపై చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.పోలవరం నిర్వాసితులు నివసిస్తున్న

- తరువాయి 2లో..

## వసతి గృహాల విద్యార్థులు
# శ్రద్ధగా చదువుకోవాలి..

- ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ నాగరాణి వెల్లడి





**ఉండి,మేజర్‌న్యూస్ :** ఉండి ఎస్సీ బాలికల వసతి గృహం, బిసి కళాశాల బాలుర వసతి గృహాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్సీ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలతో మాట్లాడుతూ బాగా చదువుతున్నారా ? భోజనం బాగుంటుందా,? టీచర్లు పాఠాలు ఎలా చెబుతున్నారు,? ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్,స్కూల్‌బ్యాగ్,పుస్తకాలు అందాయా ?అనారోగ్యం కలిగితే అందుతున్న వైద్యం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రుల మాట వింటూ చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాల సంపాదించుకుంటే జీవితం సుఖంగా ఉంటుంది అన్నారు. ప్రతిఒక్కరూ బాగా చదువుకుని తమ కాళ్ళపైనిలబడాలన్నారు.ఇంగ్లీషు,గణితం పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం వసతి గృహంలో త్రాగునీరు,పారిశుధ్యంవసతులుస్వయంగా పరిశీలించారు. అనంతరం బి.సి సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగాతనిఖీ చేశారు. వసతి గృహంలో ఉంటున్న ఐటిఐ విద్యార్థులను వారు చదువుతున్న ట్రేడ్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పమనగా, కొద్దిపాటి

- తరువాయి 2లో..

# స్పిరిట్‌తో అక్రమ వ్యాపారం చేస్తున్న వ్యక్తి అరెస్టు




**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** స్థానిక శంభుని పేటలో అక్రమంగా స్పిరిట్‌తో వ్యాపారం చేస్తున్న ముద్దాయిని అరెస్ట్ చేసి ఆయన వద్ద నుంచి రూ.10 లక్షల విలువ చేసే సామాగ్రి, మిషన్ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ బోయపాటి శ్రీలత చెప్పారు.

ఆమె పాలకొల్లులో వారి కార్యాలయం లో మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఈకేసులో పులి రోషన్ శీతల్ అనే ముద్దాయిని అరెస్ట్ చేశామని చెప్పారు. ఆయన వద్ద స్పిరిట్ సీసాల్లో నింపి బాట్లింగ్ చేసే మిషన్,రంగులు,మూతలు,పెద్ద ఎత్తున ముడి సరుకు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తమకు పక్కాగా అందిన సమాచారం పై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడిచేసి అరెస్ట్ చేశామని, అతని వద్ద నుంచి సమాచారం మేరకు అమలాపురంలో కూడా దాడి చేయగా నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని అన్నారు. దీని వెనుక భారీ రాకెట్ నెల నుంచి నడుస్తోందని,దీనిపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు డిసి చెప్పారు. మీడియా సమావేశంలో ఆశాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయ కుమార్,ఎక్సైజ్ సూపరింటెండెంట్, అసిస్టెంట్ ఇఎస్,సిఐలు మద్దాల శ్రీనివాస్,కల్యాణచక్రవర్తి,ఎస్ఐలు రఘు,మహేష్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## కూటమి పరిపాలనలో
# అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్లు

- డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు

**పాలకోడేరు,మేజర్‌న్యూస్:** కూటమి పరిపాలనలో అభివృద్ధి – సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతుందని డిప్యూటీ స్పీకర్ ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. మంగళవారం పాలకోడేరుమండలంలో మొగళ్ళు గుత్తుల వారి పాలెంలో సచివాలయం 2ఆరోగ్య ఉపకేంద్రం పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంబోత్సవం చేసారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మొగళ్ళు గ్రామానికే 1.48కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం చేసాం అన్నారు. ఎంపీ పంచాయితీ నిధులతో సీసీ రోడ్లు డ్రైనేజీ తాగునీటి సాకర్యాలు కలిపించాము అని అన్నారు. వేంద్ర పంట కాలువ నుంచి నేరుగా పైపు లైన్ ధ్వారా మంచి నీటి సరఫరా జరుగుతుందని తెలిపారు కూటమి ప్రభుత్వంలో

- తరువాయి 2లో..

# ప్రతిభా అవార్డు గ్రహీతకు మంత్రి పార్ధసారధి సత్కారం

- విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** సీనియర్ ఇంటర్లో 991 మార్కులు సాధించిన నూజివీడు పట్టణ శారద జూనియర్ కళాశాల విద్యార్థిని దేదీప్యసాయిని రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాలశాఖ కొలుసు పార్ధసారధి సత్కరించి చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకు వేలాదికోట్ల రూపాయలను కేటాయించి విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలను తీసుకువచ్చిందన్నారు. నూతన విద్యా విధానం చేపట్టిందని తద్వారా విద్యలో నైపుణ్యం పెరిగిప్రతీఒక్కరూ విద్యలో

- తరువాయి 2లో..

# హాస్టల్ పిల్లలు నడిచే రోడ్డు మార్గం ఇలాగేనా? దీనికి మోక్షం లేదా?

## - నిత్యం 2వేల మందికి పైగా ఇబ్బందులు : పిడిఎస్‌యు నేతల వెల్లడి







**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిఎంసి బాలయోగి సైన్స్ పార్క్ మార్గంలో ఎనిమిది హాస్టళ్లు, సోషల్ వెల్ఫేర్ జిల్లా కార్యాలయం,రెండు విద్యుత్ కార్యాలయాలు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉంది. ఈ క్రింద చూస్తున్న బురద నీటి మార్గం గుండా రోజు 2వేల మంది హాస్టల్ పిల్లలు ఉదయం,సాయంత్రం ఇందులో నుండే నడుచుకుంటూ వెళ్లిలి. సోషల్ వెల్ఫేర్ కార్యాలయానికి వచ్చి వెళ్లే ప్రజానీకం,విద్యుత్ కార్యాలయాలకు వచ్చి వెళ్లే ప్రజానీకం, అధికారులు, సిబ్బంది అంతా ఈ రోడ్డు మార్గం గుండానే వెళ్ళాలి. రోడ్డు అంతా గోతులమయం. బురద నీటిమయం. పిల్లలు సాక్స్, షూ వేసుకుంటే మొత్తం తడిచిపోతాయి. శాండిల్స్, స్లిప్పర్స్ వేసుకుంటే బురద నీరు అంతా చిల్లి బట్టల మీద పడుతుంది. హాస్టల్ పిల్లలు, ప్రత్యేకించి ఆడపిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు కాకి నాని,జిల్లా కార్యదర్శి ఎన్ మహర్షి పేర్కొన్నారు. ఈ సమస్యను పట్టించుకున్న నాథుడు లేదని,పిడిఎస్‌యు ఇతర విద్యార్థి సంఘాలు ఆందోళన చేసినా ప్రభుత్వానికి, అధికారులకు చీమకుట్టినట్టు లేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ సముదాయాలకు వెళ్ళే మార్గంలో ఉన్న ఈ రోడ్డును తక్షణమే బాగు చేయాలని హాస్టల్ విద్యార్థులకు,ప్రజానీకానికి గోతులు, బురదమయం లేని రోడ్డు ఏర్పాటు చేయాలని కాకి నాని,మహర్షి కోరారు.

## నేడు కూచింపూడి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పెదవేగి సెక్షన్ పరిధిలో ఉన్న కూచింపూడి సబ్ స్టేషన్ పరిధిలో గల కూచింపూడి గ్రామానికి చెట్లు నరుకుట నిమిత్తం ఈ నెల 25వ తేదీ బుధవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదలచేయబడునని ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. ఎం. అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి :





ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే చిర్రిబాలరాజుకి మంగళవారం పలు సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు సమర్పించారు. ప్రజల వద్దనుంచి ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే స్పందించి తక్షణమే సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యలపై చర్చించి పరిష్కారదిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజక వర్గంలో సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చినేరుగా ఆయనను కలిసి విన్నవించుకోవచ్చని కోరారు.నియోజకవర్గంలో ప్రజాసమస్యలు తీర్చుడానికి కార్యాలయంలో ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## అర్హులందరికీ కౌలు రైతు కార్డులు అందించాలి



**నరసాపురం,మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాలలో అర్హత కలిగిన రైతులకు కార్డులు అందించాలని ఆర్డీవో దాసిరాజు ఆదేశించారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఖరీఫ్ 2025-2026 సంవత్సరంకి సంభందించి కౌలురైతుకార్డులు అందించాలన్నారు. టార్గెట్ ప్రకారం వీఆర్వోలు,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు బాధ్యత వహించి పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశములో తాసిల్దార్ ఐవివి సత్య నారాయణ, వ్యవసాయ శాఖ ఏవో జ్యోషిలా, సూపర్ డెంట్ యన్‌వివిఎస్‌ఎస్ ప్రసాద్, డిటీ కిషోర్ కుమార్, పలువురు వీఆర్వో వీఆర్‌ఏలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సత్యసాయిబాబా జయంతిని అధికారికంగా జరపాలనుకోవడం ఏమిటి ?

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పుట్టపర్తి సత్య సాయిబాబా జయంతిని రాష్ట్రప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా జరపాలను కోవడం ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగమనిఆంధ్ర ప్రదేశ్ హేతువాద సంఘం జిల్లా అధ్యక్షులు కడలి రామాంజనేయులు,అన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌ఆర్ పేట స్ఫూర్తి భవనం నందు హేతువాద సంఘం నాయకులు కోడూరి సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా సమావేశం జరిగినది. ఈ సమావేశంలో హేతువాద సంఘం జిల్లా అధ్యక్షులు కే రామాంజనేయులు మాట్లాడుతూ అభ్యుదయ వాదులు, సంఘ సంస్కర్తలు, కవుల జయంతులు,వర్ధంతులు ను విస్మరించిన ప్రభుత్వం, పుట్టపర్తి సత్య సాయి బాబా జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా జరపాలను కోవడం ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగమని విమర్శించారు. సైంటిఫిక్ టెంపర్ ను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం మహిమలు పేరుతో ప్రసిద్ధుడైన సత్య సాయి బాబా జయంతిని అధికారికంగా జరపాలను కోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వాలు బాబా పట్ల చూపిన గౌరవం,మహాకవి శ్రీ శ్రీ,గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం, గుర్రం జాషువా పట్ల చూపక పోవడం విచారకరమని పేర్కొన్నారు. సమావేశంలో ముందుగా



ఇటీవల మరణించిన హేతువాది,నటుడు అల్లం గోపాలరావు, అవయవ దాన ఉద్యమ నాయకురాలు పేరేచర్ల లక్ష్మీకాంతంకు ఘనంగా నివాళులు అర్పించింది. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు బండి వెంకటేశ్వర రావు,హేతువాద సంఘ నాయకులు వాకాడ రాజారావు,ముత్యాల సాంబ శివరావు, రవికుమార్ లు మాట్లాడగా, కాకర్ల రాజేంద్ర ప్రసాద్, ఎస్.గిరి,డి.శ్రీనివాస్, ప్రసాద్,గంగాధర రావు.ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే తదితరులు పాల్గొన్నారు.

# కౌలు,పాడి రైతుల రుణాలు మంజూరులో ప్రాధాన్యత ..

మొదటిపేజి తరువాయి

కొత్త కాలనీల్లో జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం తదితర ప్రాంతాల్లో కొత్త బ్యాంకు బ్రాంచిలు ప్రతిపాదించాలని బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యోజన, తదితర పథకాలపై జూలై 1 నుండి సెప్టెంబరు 30 వరకు జిల్లాలోని 547 గ్రామ పంచాయితీల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టెందుకు యంపిడివోలతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో యూనియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ ఎన్. శ్రీనివాసరావు, ఆర్బిఐ ఎజిఎం అబిషేక్ రాజ్, ఎల్ డిఎం డి. నీలాద్రి,నాబార్డు డిడిఎం పి.అనీల్ కాంత్, డిఆర్ డిఏ పిడి ఆర్. విజయరాజు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి ఎం. ముక్కంటి, జెడ్పి సిఇఓ శ్రీహరి, జిల్లా ఉధ్యానశాఖ అధికారి ఎస్.రామ్మోహన్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం. హబీబ్ భాషా, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, బి.సి. కార్పోరేషన్ ఈడి ఎన్. పుష్పలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల జిల్లా కోఆర్డినేటర్లు,పాల్గొన్నారు.

# వసతి గృహాల విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి..

మొదటిపేజి తరువాయి

రిపేర్లు ఉన్నాయని, మోటార్ పనిచేయడం లేదని, త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.తక్షణమే సంబంధిత రిపేర్లు పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈ ని ఆదేశించారు.అనంతరం విద్యార్థులు నిద్రిస్తున్న బెడ్స్, పరిసరాల పరిశుభ్రత,టాయిలెట్స్ పరిశీలించారు. క్రమశిక్షణతోచక్కగాచదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయరాజు, తహసిల్దార్ నాగార్జున,హాస్టల్ వార్డెన్లు, తదితరులు ఉన్నారు.

# కూటమి పరిపాలనలో అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్లు

మొదటిపేజి తరువాయి

సంక్షమా కార్యక్రమాలు అభివృద్ధి పనులు పూర్తిచేసాము అని తెలిపారు గుత్తులవారి పాలెంలో రహ దారులను పలువురు ఆక్రమించి నిర్మాణలు చెప్పట్టారని స్థానిక మహిళలు అయన దృష్టికి తీసుకురాగ సర్వే చేసి అక్రమణలను తొలగించాలని అధికారులను అదేశించారు. వంతెన డ్రైనేజీ వంటి సమస్యలను స్థానికులు అయన దృష్టికి తీసుకెళ్లారు మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీయిచ్చారు.ఈ కార్యక్రమంలో డెల్టా నీటి సంఘ చైర్మన్ మురళి కృష్ణం రాజు ఏంపిపి చంటి రాజు కొత్తపల్లి నాగ రాజు మొగళ్ళు నీటిసంఘ అధ్యక్షులు కొత్తపల్లి సూర్యనారాయణ రాజు(బాబు) తెలుగు దేశం పార్టీ నాయకులు సంబ్రాణి సత్య శ్రీ సంకురుడు కలిదింది సందీప్ వర్మ గ్రామ సర్పంచ్ మల్లిపూడి కృష్ణ కుమారి శ్రీనివాసు జెనసేన గ్రామపార్టీ అధ్యక్షులు వనుం విజయ్‌కుమార్ తెలుగు యువత అధ్యక్షులు వనుం వెంకటేష్ తెలుగు దేశం జెనసేన బీజేపీ పార్టీ కుంటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతిభా అవార్డు గ్రహీతకు మంత్రి పార్ధసారధి సత్కారం

మొదటిపేజి తరువాయి

ప్రతిభ కనుబరుస్తున్నార న్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కార్యదీక్షతో ఆయనకున్న ప్రతిభ అనుభవంతో విద్యలో అనేక మార్పులు తెచ్చారన్నారు. విద్యా విధానంలో నూతన మార్పులు చేపట్టడం ద్వారా విద్యలో నాణ్యత పెరిగి ఉద్యోగ అవకాశాలు పెరిగాయన్నారు, కూటమి ప్రభుత్వం పై నమ్మకంతో బహుళ జాతి సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో లక్షల కోట్లతో పెట్టుబడులు పెట్టాయని రిలయన్స్,టాటా, మిట్టల్, మహేంద్ర వంటి సంస్థలు మన రాష్ట్రానికి తరలి వస్తున్నాయని తద్వారా యువతకుసుమారు4.50లక్షలఉద్యోగ అవకాశాలు కల్పించబడ తాయన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డిఎస్సీ ద్వారా త్వరలో 17 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు నియమిస్తున్నామన్నారు. రానున్న 5సంవత్సరాల కాలంలో సుమారు 20 లక్షల ఉద్యోగాలు నియమిస్తున్నామన్నారు. దేశభవిష్యత,అభివృద్ధి అంతా యువతదే అన్నారు,గొప్ప విజన్, కార్యదీక్ష, అపార అనుభవం కలిగిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వలనే ఇవన్నీ సాధ్యం అన్నారు. వారి నాయకత్వంలో రాష్ట్ర ఆర్థికాభివృద్ధి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు,

# పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి






**– కొండ మొదలుపెద్దలతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలి**

**– కలెక్టర్ ఆఫీస్ వద్ద రైతు కూలీసంఘం(ఆం.ప్ర) ధర్నా**


**ఏలూరు,మేజర్‌న్యూస్** : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారం కొరకు అల్లూరి సీతారామరాజు జిల్లాకొండ మొదలు పంచాయతీ సర్పంచ్ వేట్ల విజయ రంపచోడవరం ఐటీడీఏ ఆఫీస్ వద్ద తలపెట్టిన నిరసన దీక్షకు మద్దతిస్తూ రైతు కూలీసంఘం(ఆం.ప్ర) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏలూరు పట్టణంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ జరిపి అనంతరం పోలవరం జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాషా మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పేరుతో నష్టపోయింది గిరిజనులేనని ప్రభుత్వం వారి జీవితాలను పణంగా పెట్టి నేటికీ 20 సంవత్సరాలు గడిచినప్పటికీ ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదని నాటి నుండి నేటి వరకు గిరిజనులు పునరావాసం కోసం, ఉపాధి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంఎస్ నాగరాజు మాట్లాడుతూ కొండ మొదలు పెద్దలతో 2017లో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలను, ఎంఓయు ను అమలు పరిచి గిరిజనులకు ఒప్పందం ప్రకారం 426 ఎకరాలు ఇప్పటికీ అప్పజెప్పలేదని పేర్కొన్నారు. ఎన్నో మార్లు ప్రభుత్వం అధికారులకు విన్నవిస్తున్న ప్రభుత్వంలో చలనం లేదని గత్యంతరం లేని పరిస్థితుల్లో రంపచోడవరం ఐటీడీఏ వద్ద కొండ మొదలు సర్పంచ్ ఈ నెల 23వ తేదీ నుండి దీక్షను ప్రారంభించారని ఆ దీక్షకు మద్దతుగా రైతు కూలీ సంఘం రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా ఈ ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ వారికి విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా నాయకులు సవలం రాంబాబు,మీడియం రవిదొర,దాడి రాముడు,పట్టెం పరమేశ్వరరావు తదితరులు నాయకత్వం వహించారు. రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడిరాజరత్నం పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పెద్దసంఖ్యలో గిరిజనులు,రైతు– కూలీలు,ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులలు పాల్గొన్నారు.

# జిల్లా జైలు సందర్శించిన న్యాయ సేవాధికారి రత్న ప్రసాద్



**ఏలూరు,మేజర్‌న్యూస్** : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి,జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ ఈరోజు ఏలూరులోని జిల్లా కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్. శ్రీదేవి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ కారాగారాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తనిఖీ నిర్వహించాల్సి ఉందని, అందులో భాగంగా మంగళవారంజిల్లా కారాగారాన్ని సందర్శించడం జరిగిందని, ప్రతినెల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆధ్వర్యంలో తనిఖీలు ఉంటాయని, ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ తనిఖీలు నిర్వహించాల్సి ఉందని తెలియజేశారు. కారాగారంలో ఖైదీలకు అందిస్తున్న ఆహార, వైద్య, నీరు సదుపాయాలు,పరిశుభ్రత మొదలైన అంశాలపై తనిఖీ నిర్వహించాల్సి ఉందని,కారాగారంలోని ఖైదీల వివరాలు తెలుసుకుని, న్యాయవాది లేని వారికి ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఖైదీల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల పొందటంలో సమస్యలు ఉన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కారాగార సూపరింటెండెంట్ సి. హెచ్. ఆర్. వి. స్వామి,జైలర్ కె. శ్రీనివాసరావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. వి. యన్. మునీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో కాలేజీ బస్సు ఘటనలో మార్ఫింగ్ వీడియోలు




**– సోషల్ మీడియాలో పోస్టు చేసినవారిని గుర్తిస్తాం : జిల్లా ఎస్పీ**

**భీమవరం,మేజర్ న్యూస్** : పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం పట్టణంలో ట్రాఫిక్‌లో నిలిపివున్న నారాయణ ప్రైవేట్ కళాశాల బస్సులో ఉన్న విద్యార్థులపై ఆకతాయిలు దాడి చేశారన్న వార్తలపై వివాదం చెలరేగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేకంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ ఘటనపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో పాటు ఉన్నతాధికారులు ఫోన్ ద్వారా స్పందించారు. విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు ఆందోళన కలుగకుండా, కౌన్సిలింగ్ కల్పించాలని సూచించినట్టు ఎస్పీ వెల్లడించారు. ఘటనపై విచారణలో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థిని 11 ఏళ్ల బాలుడు సరదాగా మోచేతిపై తాకినదే ఈ ఘటనలోని నిజం. అయితే దీనిని వ్యత్యాసంగా చూపుతూ మార్ఫింగ్ వీడియోలు రూపొందించి,సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేయడం వల్ల పెద్దయెత్తున గందరగోళం ఏర్పడింది. ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ వాస్తవానికి దాడికి పాల్పడిన వారిలో ఎవరికి గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగ అలవాటు లేదు. ఇది పూర్తిగా వక్రీకరించిన, తప్పుడు ప్రచారం మాత్రమే. వీడియోలను ఎడిట్ చేసి, విద్యార్థిపై పదే పదే కొట్టినట్టుగా చూపిస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ వీడియోలను పోస్టు చేసినవారిని, షేర్ చేసినవారిని ఇప్పటికే గుర్తించే పనిలో ఉన్నాం. కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. ఈ ఘటనపై ప్రజలు నమ్మకంతో స్పందించాలని, సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యాప్తి చేయొద్దని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నిరుపేద కుటుంబానికి వైసిపి నేత కర్రా జయసరిత వితరణ

**– బస్తా బియ్యం,5 వేలు,నిత్యావసర సరుకులు అందజేత**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మండలంలో పూలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పాలపర్తి మరియ్యమ్మకు భర్త మరణించగా ఇళ్ళల్లో పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుంది. ,గత మూడు సంవత్సరాలుగా మంచానికే పరిమితమై అనారోగ్యంతో ఉన్న మరియమ్మ కుమారుడు నాని విషయం గ్రామస్తులు తెలిపగా బస్తా బియ్యం,5 వేలు,నిత్యావసర సరుకులు సహాయం చేసిన రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి కర్రా జయసరిత. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వర రావు,రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ వాణిజ్య విభాగం ప్రదాన కార్యదర్శి ఉనికల శ్రీనివాస్, జిల్లా యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్,వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు మామిడి శెట్టి చిట్టిబాబు, వీరా మల్లికార్జునుడు,రామానుజుల చినమదు, దొమ్మేటి శ్రీను,దొమ్మేటి లోకేష్, అన్నారపు రమణ,కోటి నాగబాబు,చవాకుల అర్జున్ రావు,మర్రి నాగరాజు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేసిన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్** : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వి. ఫణికుమార్ తెలిపారు. మండలంలోని కోట రామచంద్రపురం గిరిజన గురుకుల పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్‌లను ప్రిన్సిపాల్ వి.ఫణికుమార్,వైస్ ప్రిన్సిపాల్ కే గుప్తా,స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ పూనెం నాగరాజు, వైస్ చైర్మన్ కణితి సాయి కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫణి మాట్లాడుతూ పుస్తకాలు నాణ్యంగా ఉన్నాయని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ ని స్మరించుకుంటు ఈ కిట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణ శిష్యులాగా తయారవ్వాలని సూచించారు. ఐదవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న 408 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.

### 27న కాంగ్రెస్ విస్తృస్తాయి సమావేశం జయప్రదం చేయాలి

**– నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు నోబుల్ పిలుపు**



**కైకలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు పిలుపు మేరకు ఈనెల 27వ తేదీ శుక్రవారం ఉదయం జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏలూరు నేరెళ్ల రాజా కళ్యాణ మండపం అగ్రహారం నందు నిర్వహించనని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కైకలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశం జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల స్థాయి నియోజకవర్గ నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా రామ్మోహన్ రావు కోరారు.

# వేగవంతంగా గృహ నిర్మాణాల లక్ష్యసాధన



– నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు

**భీమవరం,మేజర్‌న్యూస్** : జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం గృహ నిర్మాణ ప్రగతిపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మండలాల వారీగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలు సాధించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణాలలో అలసత్వం వహించే కాంట్రాక్టర్లను తొలగించి అవసరమైతే కొత్తవారిని నియమించుకొని పనులు వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను కలసివారికి అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి పనులు వేగవంతం చేయాలన్నారు. మరో 15 రోజుల్లో లక్ష్యాన్నీ పూర్తి చేసి నివేదికను సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ జి.పిచ్చయ్య, జిల్లాలోని డిఈలు ఏఈలు పాల్గొన్నారు.

## ' కొట్టు ' నువ్వు గాలిలో గెలిచావు

– భవన ,ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ బాబ్జి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** : తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు భవన,ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవినీతి గురించి మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందంటూ వ్యాఖ్యానించారు. మంత్రిగా నువ్వు ఎంత అవినీతి చేశావో ప్రజలు చెప్పుకుంటున్నారని,అవినీతి గురించి నువ్వు మాట్లాడటం మంచిది కాదని తెలిపారు. కౌన్సిలర్‌గా నన్ను గెలిపించావని చెప్పుకుంటున్న నీవు 2004 వైఎస్ రాజశేఖర్ రెడ్డి గాలిలో, 2019 వైయస్ జగన్మోహన్ రెడ్డి గాలిలో గెలిచావే తప్ప స్వతహాగా నీవు గెలవలేని పరిస్థితి నీది. నాపై అసత్య ఆరోపణలు చేస్తే ఆధారాలు చూపించాలని మాజీ మంత్రి కొట్టుపై మండిపడ్డారు. టిడిఆర్ కుంభకోణంలో సిబిఐ ఎంక్వయిరీ చివర దశకు చేరుకుందని త్వరలోనే జైలుకు వెళ్లే రోజు దగ్గర్లోనే ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం కొట్టు సత్యనారాయణకి త్వరలో ఒక జలక్ ఇవ్వబోతుందంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో కిలపర్తి వెంకటరావు, పట్నాల రాంపండు, గొర్రెల శ్రీధర్, వాడపల్లి సుబ్బరాజు,,షేక్ బాజీ, కళ్యాణం రామచంద్రరావు, పసల కొండ, ముప్పిడి రమేష్, ఎరుబండ సతీష్,దాట్ల జగన్నాథరాజు, మిద్దె కనకారావు, శ్రీరాముల నాగేశ్వరరావు, పట్నాల శంకర్ పాల్గొన్నారు.

## 26 నుండి 65 ఏళ్లు దాటినవారికి ఇంటి వద్ద రేషన్ ఇవ్వాలి



**కుక్కునూర్,మేజర్ న్యూస్**: మండల పరిధిలోని రేషన్ డీలర్లకు తాసిల్దార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో తాసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ మండలంలో ఉన్న 21 రేషన్ డిపోలలో సుమారు 12,500 రేషన్ కార్డులు ఉన్నాయని అందులో 65 సంవత్సరాలు పైబడిన వారికి ఈనెల 26 నుండి 30 వరకు రేషన్ వారి ఇంటి వద్దకి వెళ్లి ఇవ్వాలని అలాగే జూలై 1నుండి 15 వరకు మిగతా వారికి బియ్యం,నిత్యవసర సరుకులు రేషన్ షాపులలో అందరికీ ఇవ్వాలని రేషన్ షాపులు దగ్గర లబ్ధిదారులకు మంచినీళ్ళ,ఇతర సౌకర్యాలు,ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో డీలర్లకు తెలియజేయడం జరిగింది.

## ఏలూరు 2వ డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్** : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏలూరు ఏరియా సమితి 2వ డివిజన్ ఆధ్వర్యంలో 2వ డివిజన్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ఏలూరు కార్పొరేషన్ 2వ డివిజన్, బృందావన్ గార్డెన్స్ పరిసర ప్రాంతాలలో మురుగునీరు పారుదలకు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన వాడకపు మురుగునీరంతా ఇళ్ల పక్కనే నిలబడి, దోమలు విపరీతంగా పెరిగిపోయి అనేక అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపురం పంచాయతీ నుండి ఏలూరు నగరంలోకి విలీనమైన తరువాత కూడా ఈ ప్రాంతంలో కనీసం మురుగునీరు పారుదలకు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడం వల్ల ఇక్కడ స్థానికంగా నివసిస్తున్న ప్రజలందరూ అనారోగ్యాలపాలై అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీస మౌలిక వసతులైన రోడ్లు,డ్రైనేజీ,వీధి దీపాలు లేకపోవడం,తాగునీటికి మునిసిపల్ నీరు కోసం కిలోమీటర్ పైగా నడచి వెళ్ళి తెచ్చుకోవడం వల్ల ఇక్కడ నివసించే ప్రజలందరూ పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఏరియా సహాయ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా మాట్లాడుతూ రెండో డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కార్పొరేషన్ అధికారులు కమిషనర్ చర్యలు తీసుకునిపరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అనంతరం కార్పొరేషన్ మేనేజర్‌కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సమితి సభ్యులు మావూరి విజయ,శాయన అభిలాష్ కుమార్,గొర్లి స్వాతి, కొండేటి రాంబాబు,మేరీ,దేశం శెట్టి అమ్మాజీ,2వ డివిజన్ కార్యదర్శి లక్కోజు జగదీశ్వరి,1వ డివిజన్ కార్యదర్శి వెదురుపర్తి శారదా,లక్కోజు లక్ష్మి,దొడ్డి దుర్గ,రమణమ్మ, నాగలక్ష్మి, శివాని,భవాని, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలు

– ఎంపీడీవో ఆధ్వర్యంలో అధికారుల సమావేశం



**లింగపాలెం,మేజర్‌న్యూస్**: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె. వాణి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వం నుంచి వచ్చే ఏ ఒక్క పథకాన్ని అయినా లబ్ధిదారులకు చేరే విధంగా చూడాలని,రానున్న వర్షాకాలంలో వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలలో భాగంగా ప్రతి గ్రామంలోనూ పారిశుధ్య పనులు చేయించాలని, మంచినీటి ట్యాంకులను ప్రతిరోజు క్లోరినేషన్ చేయాలని సచివాలయ సిబ్బందిఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని,పారిశుధ్యంపై ఐవిఆర్ఎస్ కాల్స్ రాకుండా చూసుకోవాలని అలాగే గ్రీవెన్స్‌లో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని వారుతెలియజేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీవో సుందరి, ఆర్డబ్ల్యూఎస్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ఎస్.ప్రభుదాస్,పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు 6నుంచి 9వ తరగతి వరకు మిగిలిన సీట్లకు ప్రవేశపరీక్ష

**పెదవేగి,మేజర్‌న్యూస్**: డాక్టర్ బీఆర్.అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 6వ తరగతినుంచి 9వ తరగతివరకు మిగిలిన సీట్లకు 25వ తేదీ బుధవారం ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కో ఆర్డినేటర్ బి.ఉమాకుమారి తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 6నుంచి 9వ తరగతివరకు మిగులు సీట్ల భర్తీకే చర్యలు చేపట్టామని చెప్పారు. దీనికి సంబంధించి ఇప్పటికే దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేశామని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 25వ తేదీ బుధవారం ప్రవేశపరీక్ష నిర్వహిస్తామని ఆమె తెలిపారు. బాలురకు సంబంధించి ఏలూరు జిల్లా పెదవేగిలోని బాలుర గురుకుల విద్యాలయం. బాలికలకు సంబంధించి ఓలూరు జిల్లా పెదపాడు మండలం వట్లూరులోని బాలికల గురుకుల విద్యాలయంలోనూ ప్రవేశపరీక్ష నిర్వహిస్తామని చెప్పారు. 6,7 తరగతులకు ఉదయం 10నుంచి11గంటల,మధ్య. 8,9తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటలనుంచి 3గంటల మధ్య పరీక్ష నిర్వహిస్తామని, అభ్యర్థులు గమనించి, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సకాలంలో పరీక్షకు హాజరు కావాలని ఉమాకుమారి సూచించారు.

## సస్యరక్షణ చర్యల ద్వారా అధిక దిగుబడులు : ఏవో భవాని



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్**: సస్యరక్షణచర్యలద్వారాఅధిక దిగుబడులు సాధించవచ్చుని మండల వ్యవసాయ అధికారి జె.భవాని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బొద్దనపల్లి ,కొత్త ఈదర గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి భవాని మాట్లాడుతూ నారుమడులలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకు తెలిపారు. ఆరోగ్యవంతమైన విత్తనాలతో నారు పెంచడంతోపాటు సస్యరక్షణ చర్యలు తీసుకోవడం వల్ల మాత్రమే వరి పంటలో అధిక దిగుబడులు సాధ్యమని సూచించారు. బొద్దనపల్లిలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో నారు పెంచే విధానం వరి నాట్లు వేసే ముందుతీసుకోవలసిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. నూతన సాగు విధానాల ద్వారా రైతును ఆర్థికంగా బలోపేతం చేయడమే పొలం పిలుస్తోంది కార్యక్రమ ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి మండల ఉద్యాన శాఖా అధికారిణి కె జ్యోతి ప్రియాంక,ఇరు గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సైకో ఆలోచనలకు జగన్ స్వస్తి పలకాలి



– రాజకీయాల కొరకు ప్రాణాలు తీసేందుకు సైతం వెనకాడని వ్యక్తి
– విప్ బొలిశెట్టి శ్రీనివాస్ విమర్శలు

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్** : వైసిపిపాలనలో ప్రజలు సైకో పరిపాలనను అనుభవించారని తద్వారా వైసిపి ప్రభుత్వాన్ని 11సీట్లతో పరిమితం చేశారని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ప్రజలు వైసీపీను రప్ప రప్ప లాడించాలని ఇకనైనా బుద్ధి తెచ్చుకుని నిజాయితీ గల రాజకీయాలు చేయాలని అన్నారు. బెట్టింగ్ యాప్‌లో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి విగ్రహాన్ని ప్రారంభించడానికి అని వెళ్లిన జగన్ మోహన్ రెడ్డి ఇరువురు ప్రాణాలను కారు క్రింద నలిపి బలి చేసుకున్నారని అన్నారు. కారులో ఉండి కూడా చూసి చూడనట్టు వ్యవహరించిన జగన్ రాజకీయాల కొరకు గతంలో సొంత బాబాయిని కూడా పొట్టన పెట్టుకున్నాడని అన్నారు. జగన్ పాలనలో దళిత డాక్టర్ సుధాకర్‌ను పిచ్చివాడినిగా చిత్రీకరించిన సంఘటన, రాజకీయ లబ్ధి కొరకుగులకరాళ్ళతో కొట్టించుకున్న సంఘటన, కోడి కత్తి కేసు, దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య వంటి అనేక దుర్మార్గపు పరిపాలనతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేశారని బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మనిషి మరణించిన అనంతరం కూడా సొంత మీడియా ద్వారా తమ తప్పు లేదన్న సర్దుబాటు ధోరణిలో ప్రచారం చేయడంవారి నిరంకుశత్వాన్ని వెలికితీస్తుందన్నారు.సొంత ఎమ్మెల్యేలను సైతం నమ్మలేని జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికీ అసెంబ్లీలో హాజరు కాకపోవడంపై తీవ్రస్థాయంలో విమర్శించారు. వారికి ధైర్యం ఉంటే 11 మంది శాసనసభ్యులు అసెంబ్లీసభలో మాట్లాడాలని అన్నారు.నేరం అనుభవిస్తున్న సైకో వైసిపి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, నారాలోకేష్ కుటుంబ సభ్యులపై వ్యాఖ్యలు చేయడంవారిసంస్కారాన్ని బయట పెడుతుందని,వారి పాపాలు నేడు పండడంతో అనుభవిస్తున్నారని అన్నారు.

# రానున్న రోజుల్లో అభివృద్ధి పనులపైనే దృష్టి : విప్ 'బొలిశెట్టి '



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** : ప్రజల అభీష్టం మేరకు తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధి వచ్చే నాలుగేళ్ల పాటు కొనసాగుతుందని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం 19వ వార్డులో రూ53 లక్షల సిసి రోడ్లను రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భవన కార్మికుల చైర్మన్ వలవల మల్లికార్జున రావు (బాబ్జి), భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ ఈతకోట భీమశంకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ ప్రజాభీష్టం మేరకు రూ.53 లక్షలతో 19 వ వార్డు నందు శంకర్ భవాని వీధి, మందుల సూర్యరావు వీధి లలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వ పాలనలో అవినీతికి పాల్పడిన సి ఎఫ్ ఎం ఎస్ నిధులను రద్దుచేసి నిధి పోర్టల్ ద్వారా పురపాలక సంఘంలో వచ్చిన ఆదాయాన్ని నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను వినియోగించుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.రూ.60 కోట్లతో ఎస్ఎస్ ట్యాంక్ నిర్మాణం,నాలుగేళ్లలో సిసి రోడ్ల నిర్మాణం, నియోజకవర్గంలో ప్రతి ఇంటికి కుళాయిని అందించే కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి,సబ్బా సుబ్బు, పుల్లా బాబి, అడబాల నారాయణ మూర్తి,పాలూరి వెంకటేశ్వరరావు, పప్పుల త్రినాధ్, మట్టి బాబ్జి, రమేష్, మైలవరపు రాజేంద్రప్రసాద్, గట్టెం నాని, గొర్రెల శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి గౌడ సంక్షేమ సంఘం ఆర్థిక సహాయం





**కైకలూరు,మేజర్‌న్యూస్**: ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న చందాన కిడ్నీ సమస్యతో బాధపడుతున్న కలిదిండి మండలం ఎస్ఆర్పి అగ్రహారం గ్రామానికి చెందిన గూడవల్లి శ్రీనివాసరావు కుమారుడు నితిన్ కుమార్ కి కైకలూరు నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘం ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచింది. 22 సంవత్సరాల వయస్సు గల నితిన్ కుమార్ ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పోసిన చెంచు రామారావు,బొర్రా చలమయ్య చే కైకలూరు నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘం తరపున రూ.1లక్షా 35 వేలు ఆర్థిక సహాయం కలిదిండి పట్టణంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నితిన్ కుమార్‌కు జన్యుపరమైన ఇబ్బంది వల్ల లివర్, కిడ్నీలు ఫెయిల్ అయ్యాయని, వైద్యులను సంప్రదించగా లివర్,కిడ్నీ ఆపరేషన్ చేయాలని దానికి సుమారు రూ.70 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు. నితిన్ కు బాల్యం నుండి ఈ సమస్య ఉండగా 2 ఏళ్ల క్రితం వివాహం జరిగిందని,తండ్రి శ్రీనివాసరావు ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తూ ఇప్పటివరకు వైద్యం నిమిత్తం రూ.10 లక్షల వరకు ఖర్చు చేశారన్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన కిడ్నీ బాధితుడు నితిన్ కు వైద్యం నిమిత్తం ఆర్థిక సాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మనందరి బాధ్యతని గుర్తు చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పరసా ఏడుకొండలు, కైకలూరు నియోజకవర్గం గౌడ సంఘం అధ్యక్షులు పోలగాని నాగరాజు, కలిదిండి మండల అధ్యక్షులు కట్టా పాండు రంగరావు, బొర్రా సత్యనారాయణ, మారగాని గణపతి,సత్యనారాయణ, వెంకట్, నాగబాబు తదితరులు అందజేసిన వారిలో ఉన్నారు.

# చేనేత సొసైటీలు డిసిసిబి రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



**భీమవరం,మేజర్ న్యూస్** : చేనేత సహకార సంఘాలు తమ సభ్యులకు నిరంతరము పని ద్వారా ఉపాధి కల్పించుటకు డిసిసిబి బ్యాంకు మంజుచేసే నగదు పరపతిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో 2025-26 సంవత్సరమునకు జిల్లాలోని చేనేత సహకార సంఘలకు నగదు పరపతి మంజూరుకు ప్రతిపాదనలపై చర్చించి డిసిసిబి బ్యాంకుకు సిఫార్సు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ 2025-26 సంవత్సరమునకు రూ.119.98 లక్షలను జిల్లా లోని 15 చేనేత సహకార సంఘములకు అందించేందుకు నగదు పరపతి ప్రతిపాదనలను ఏలూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. ఈ నగదు పరపతిని ఉపయోగించి చేనేత సహకార సంఘములు తమ సభ్యులకు నిరంతరము పని ద్వారా ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు.

గత ఆర్థిక సంవత్సరంలో 11 చేనేత సహకార సంఘములకు రూ.93.88 లక్షలను నగదు పరపతిని డిసిసిబి బ్యాంకు ద్వారా మజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో చేనేత ,జౌళి శాఖ ఉప సంచాలకులు బి.ధనుంజయ రావు,జిల్లా చేనేత,జౌళి శాఖ అధికారి కె.అప్పారావు, టెక్నికల్ సూపరింటెడెంట్ వివర్స్ సర్వీస సెంటర్ ఢిల్లీ రావు,జెటిఓ గౌరీ ప్రసాద్, అసిస్టెంట్ కోపరేటివ్ రిజిస్ట్రార్ ఫణి,బి.హనుమంత రావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ హెచ్చరిక



**పెదవేగి,మేజర్ న్యూస్**: ప్రశాంతమైన గ్రామీణవాతావరణాన్ని కలుషితం చేస్తూ విభేదాలు రెచ్చగొట్టి, శాంతిభద్రతలకు విఘాతం కల్గించాలని చూస్తే ఉపేక్షించబోమని, అలాంటివారిపై కఠినచర్యలు తప్పవని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.పెదవేగి మండలం దుగ్గిరాల కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పలువురు వివిధ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ పై గత ఆదివారం విజయరాయిలో జరిగినదాడి సంఘటనపైసీఐ సీహెచ్. రాజశేఖర్‌తో ఫోన్లో మాట్లాడి కేసు దర్యాప్తునకు సంబందించిన అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో గంజాయి బ్యాచ్ పేట్రేగి పోయిందని, ఇప్పుడుకూడా అదే తరహాలో వ్యవహరించాలని చూస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదన్నారు. గంజాయి బ్యాచ్లో గతంలో గ్రామాల్లో ప్రజల ప్రశాంత జీవనానికి ఆటంకంగా మారిందని, గంజాయి బ్యాచ్ను అదుపులో పెట్టి, గ్రామీణ ప్రాంతంలో ప్రశాంతతకు విఘాతం లేకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలను చూసి ఓర్వలేని కొంతమందివైసీపీ అల్లరి మూకలు ఉద్దేశ్యపూర్వకంగా గ్రామాల్లో అలజడులకు తెరలేవి,విద్వేషాలు రెచ్చగొట్టాలనే ఆలోచనలు చేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటివాటిని ఆదిలోనే తుంచి వేయాలని, గంజాయి వంటి మాదక ద్రవ్యాల రవాణా.వినియోగంపైకఠినంగా వ్యవహరించాలని, ఎంతటివారైనా విడిచిపెట్టకుండా చట్టప్రకారం చరులు తీసుకోవాలని సూచించారు.

# ఓడూరు విద్యార్థులను దూరంగా పంపడం ఏమిటి?



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్:** పెనుమంట్ర ఎల్.ఈ.ఓడూరు యూపీ పాఠశాలల్లోని విద్యార్థులను దూరంగా ఉన్న ఇతర పాఠశాలల్లో విలీనం చేయండం తగదని, దీనివల్ల పేద, దళిత, బలహీన తరగతులకు చెందిన ప్రాంతాల్లోని పిల్లలు ప్రభుత్వ విద్యకు దూరం అవుతున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి కే. రమాదేవి అన్నారు.మంగళవారం మధ్యాహ్నం మండలంలోని విలీనం చేసిన పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉండే పెనుమంట్ర ఎల్.ఈ. పాఠశాల లూదరన్ చర్చి ఏరియా, ఓడూరు యూపీ పాఠశాల దళిత ప్రాంతం,మార్టేరు శివారు శివరావుపేట బీసీల ప్రాంతాల్లోని వివిధ వర్గాల పిల్లల తల్లిదండ్రులతో ఆమెమాట్లాడిసమస్యగురించి తెలుసుకున్నారు. అనంతరం పెనుమంట్ర శివారు బ్రాహ్మణ చెరువు మెయిన్ పాఠశాలకు వెళుతున్న స్థానిక మందులు వారి కాలనీని ఆమె సందర్శించి పేరెంట్స్‌తో మాట్లాడగా,ఈ స్కూలు విలీనం చేయటంవల్ల మా పిల్లలు ఎప్పుడూ రద్దీ గా ఉండే మెయిన్ రోడ్ గుండా సుమారు కిలోమీటర్ పైనే దూరం నడుచుకుంటూ వెళ్ళవలసి వస్తుందని వారు వాపోయారు. ప్రభుత్వం తీసుకున్న ఈ విధానం వల్ల మా పిల్లలకు భద్రత కరువు అవుతుందని తమని కలిసిన ఐద్వా ప్రతినిధుల బృందం ముందువారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మా స్కూల్స్ గతంలో ఏ విధంగా నడిచేవో ఆ విధంగానే ఇప్పుడు కూడా నడపాలని వారు ఆమెతో అన్నారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం ఓ పథకం ప్రకారం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయటం కోసం కుట్ర పన్నుతుందని అందుకు దూరా భారం అయిన ఈవిద్యార్థుల విలీన చర్యలే కారణం అంటూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని దూయబట్టారు.తక్షణమే ప్రభుత్వం ఈ విలీనం చేసిన చర్యలను ఆపాలని,పాత పద్ధతి లోనే సమస్యలు ఏర్పడిన అన్ని పాఠశాలలను నడపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆమె వెంట జిల్లా ఐద్వా అధ్యక్ష,కార్యదర్శులు కేత పద్మజ, పొగాకు పూర్ణ, కౌలు రైతు సంఘం పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కూసంపూడి సుబ్బరాజు, కెవిపిఎస్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి సెంటర్ను తనిఖీ చేసిన ఎంపీడీవో భార్గవి



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి అంగన్వాడి సెంటర్ మరియు మోడల్ ప్రైమరీ స్కూల్ ను మంగళవారం ఎంపీడీఓ పి. భార్గవి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ అంగనవాడిలో స్టాక్ రిజిస్టర్ పరిశీలించి,మొక్కలు వెరిఫై చేసినారు. ములగ మొక్కలు తోటకూర నాటమని ఆదేశించారు పిల్లలు 11మంది. ప్రైమరీ స్కూల్లో స్టాక్ లిస్టు, బిల్స్ లిస్టు, రేషన్ అటెండెన్స్ ,రీడింగ్ స్కిల్స్, అన్ని చెక్ చేసి,సూచన లు, సలహాలు సూచించారు .ఈ కార్యక్రమంలోఎంఈఓ 1కె సర్వేశ్వరరావు, ఎంఈఓ2కె ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు వైసిపినేత శ్రీను మద్దతు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగులు చేస్తున్న దీక్షలకు పలు కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీల నుండి మద్దతు లభిస్తుంది. సోమవారం నుండి స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సమ్మె ప్రారంభించారు. మంగళవారం వైసిపినేత, నర్సాపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు యర్రా శ్రీను దీక్షా శిబిరాన్ని సందర్శించి పూల మాలలు వేసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన కాంట్రాక్టు ఉద్యోగులు కష్టాలు తీరడం లేదని,కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయిన కాంట్రాక్ట్ ఉద్యోగులు దీర్ఘకాలిక సమస్యలపై స్పందించక పోవడం విచారకరమన్నారు. చాలి చాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

## ఎస్.బి.ఐ. పెన్షనర్స్ క్లబ్ వితరణతో ఇరువురికి కృత్రిమ కాళ్ళు.



**ఆగిరిపల్లి, మేజర్‌న్యూస్:** ఎస్.బి.ఐ. పెన్షనర్స్ క్లబ్-200-విజయవాడ వారి ఆర్థిక సహకారముతో మండలం లోని తోటపల్లి హీల్ కృత్రిమ అవయవ కేంద్రం లో నాగార్జున సాగర్ కు చెందిన డి.అంచిత, తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట కు చెందిన బి.యస్వంత్ లకు కృత్రిమ కాళ్ళను అమర్చినట్లు హీల్ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో ఎస్.బి.ఐ. పెన్షనర్స్ క్లబ్ ముఖ్య బాధ్యులు ఎస్. రామకృష్ణ మాట్లాడుతూ కృత్రిమ కాళ్ళు పొందుకున్న దివ్యాంగ బాలలిరువరు విద్యను కొనసాగించడం అభినందనీయం అన్నారు.ఈకార్యక్రమంలో జి.కృష్ణమూర్తి, ఎస్.బి.ఐ .పెన్షనర్స్ క్లబ్‌సభ్యులు,ప్రముఖ సంఘసేవకులు తుమ్మల భోగేశ్వరరావు, హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన



**మత్తు పదార్థాలు సరఫరా చేసినా,అమ్మినా, సేవించినా చర్యలు : సిఐ యాదగిరి**

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పలు కాలేజీలలో, పలు ప్రదేశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు సిఐ యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎస్పీ నయీమ్ అజ్మీ, అడిషనల్ ఎస్పీ భీమారావు ఆదేశాలు మేరకు డి.ఎస్.పి డాక్టర్ జి శ్రీవేద సారథ్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు.యువత భవిష్యత్తును, జీవితాలను హరిస్తున్న గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు.మోటార్ సైకిల్ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ యొక్క అవసరాలు, ఆ వ్యక్తికి ప్రమాదాలు నివారించుటలో హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లు కదలికలపై జాగ్రత్తగా వ్యవహరించాలని, చెడు మార్గాల వైపు వెళ్లకుండా చూసుకోవాలన్నారు. మత్తు పదార్థాల వల్ల యువత శారీరకంగానూ మానసికంగానూ తీవ్రంగా బలహీన పడిపోతారని, భవిష్యత్తు నాశనం అవుతుందని, ఇటువంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. మత్తు పదార్థాలు సరఫరా చేసినా అమ్మినా సేవించినా చట్టపరమైన శిక్షలకు గురవుతారన్నారు.ఈకార్యక్రమంలోఎస్సైలు ముత్యాలరావు, జయలక్ష్మి, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పెనుమంట్ర పిహెచ్సికి ఇద్దరు వైద్యాధికారులు బదిలీ



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** గడచిన నెలరోజులకు పైగా ఇంచార్జి డాక్టర్‌తో నడిచిన పెనుమంట్ర మండల కేంద్రం లోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సి.)లో మంగళవారం ఉదయం ఇద్దరుకొత్త వైద్యాధికారులు విధుల్లో చేరారు.భీమవరం జిల్లా వైద్య ఆరోగ్యం కేంద్రం నుండి డాక్టర్ ఎస్. సంతోష్ రెడ్డి, మంచిలి పి.హెచ్.సి. నుండి డాక్టర్ టి. కిరణ్మయి ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో ఇక్కడకు వచ్చారు.విధుల్లో చేరిన ఇద్దరు కొత్త వైద్యాధికారులను స్థానిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏ.ఎన్‌ఎం, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు ఒక కార్యక్రమం లో శుభాకాంక్షలు తెలిపారు.

## పేదోడి ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు

**ఆచంటలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**



**ఆచంట,మేజర్‌న్యూస్ :** పేదవాడికి తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించి వారి ఆకలి తీర్చ డానికి అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట కచేరి సెంటర్ లో రూ 61 లక్షలతో నిర్మించనున్న అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మంగళవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ పేదలకు సబ్సిడీతో కూడిన నాణ్యమైన భోజనం అన్న క్యాంటీన్ ల ద్వారా అందిస్తున్నామని త్వరలోనే భవన నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా మరో60అన్నక్యాంటీన్‌లు అందుబాటు లోకి రానున్నట్లు తెలిపారు కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, మండల టిడిపి అధ్యక్షుడు చిలుకూరి సీతారాం, సిద్ధాంతం డీసీ చైర్మన్ తమ్మినీడి ప్రసాద్, మండల జనసేన అధ్యక్షుడు జవ్వాది బాలాజీ శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు దాసిరెడ్డి పుణ్యవతి, తమ్మినీడి పృధ్వి, కేతా మీరయ్య, గొడవర్తి శ్రీరాములు బీరా నరసింహమూర్తి, చిలుకూరి సత్యవతి మన్నే విజయ రాధిక, తాసిల్దార్ జి కనకరాజు ఎంపీడీవో కృష్ణమోహన్ వివిధ శాఖల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో వ్యవసాయ, రెవెన్యూ సభలు



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని లిఖితపూడి, మల్లవరం,సీతారామపురంనార్త్ & రుస్తుంబాద గ్రామాల్లో వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ ద్వారా పొలం పిలుస్తుంది సీసీఆర్ సి గ్రామ సభలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమారి మాట్లాడుతూ రైతులుసార్వ వరి సాగులో ముంపు ను తట్టుకునే వరి రకాలు గూర్చి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. సీసీఆర్ సి కార్డులను ప్రతి కౌలు రైతు అందించాలని,11 నెలలు మాత్రమే కాలపరిమితి అని పంట సాగు పై మాత్రమే హక్కు ఉంటుందని,ఈ పంట నమోదుకి తప్పనిసరిగా ఉండాలని అన్నారు. సొంత రైతులు సహకరించాలని తెలియజేసారు.రైతులు నత్తలోవ డ్రైన్ పూడిక తీయాలని కోరారు. తహసీల్దార్ ఐవివి సత్యనారాయణ, వ్యవసాయ అధికారీ ఏజ్యోషిల, ఆర్డిటి కిషోర్, గ్రామ సర్పంచ్‌లు బందెల భారతీ రవీంద్ర , సంధి సుజాత,పులపర్తి భ్రమరాంబ దేవి,ప్రతాప్,ఏఈఓ లక్ష్మీనారాయణ , వీఆర్వోలు రామకృష్ణ,నాగేంద్రబాబు, కె.వి సత్యనారాయణ, లక్కు స్వామి, వీరాంజనేయులు, విఏఏలు సురేష్ కుమార్ ,శ్రీనివాస్, జీవన్ ,మహాలక్ష్మి రైతులు మెరుగుమువ్వల రాంప్రసాద్ దొంగ శ్రీరామచంద్రుడు, సిరిగినీడి నాగబాబు , కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదు

## - సిపిఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులలో జిల్లా కార్యదర్శి రవి విమర్శలు





ఏలూరు,మేజర్‌న్యూస్ : సిపిఎం జిల్లాస్థాయి శిక్షణ తరగతులు ఏలూరులో ఈ నెల 24,25 తేదీల్లో జరుగుతున్న నేపథ్యంలో మంగళవారం 24వ తేదీ ఉదయం పవర్‌పేటలో పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రారంభమయ్యాయి. ముందుగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన సిపిఎం జిల్లా శాఖాకార్యదర్శులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. చింతలపూడి కి చెందిన సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఆర్.వి. ఎస్ నారాయణ జెండా విష్కరణ చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి ఏ రవి శిక్షణ తరగతులను ప్రారంభిస్తూ దారితప్పుతున్న టిడిపి కూటమి ఏడాది పాలన "కార్పొరేట్లకు వరాలు - పేదలకు శాపాలు"అనే బుక్ లైట్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపితో జతకట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న టిడిపి ఏడాది పాలన పూర్తయిందని, ఈ పాలనలో ప్రజలపై విపరీతమైన భారాలు పడ్డాయని, స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ భారాలు మోపారని, సూపర్ సిక్స్ పథకాలు నామమాత్రంగా అమలు చేయడమే తప్ప రాష్ట్ర ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదని తీవ్రంగా విమర్శించారు.కొత్తగా వచ్చిన పరిశ్రమలు ఎక్కడని, ఎంతమంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని ఆయన ప్రశ్నించారు.నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి, యువతకు 25 లక్షల ఉద్యోగాలు, రైతుకు గిట్టుబాటు ధర, ప్రతి మహిళకు 1500 రూపాయలు నెలకు బ్యాంకులో వేయడం, ఉచిత బస్సు ప్రయాణం, 50 సంవత్సరాలు నిండిన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు పెన్షన్ వంటి పథకాలు ఇంకా అమలకు నోచుకోలేదని అన్నారు. ప్రారంభమైన ఈ శిక్షణా తరగతులలో ఉదయం పూట "నయా ఉదారవాద ఆర్థిక విధానాలు"అనే అంశాన్ని ఆర్. లింగరాజు, సాయంత్రం హిందుత్వ రాజకీయాలు - ప్రతిఘటన పద్ధతులు"అనే అంశాన్ని గుడిపాటి నరసింహా రావులు బోధించారు. ప్రపంచీకరణ సరళీకరణ ప్రైవేటీకరణతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పాలకవర్గాలు నమ్మబలికాయని సిపిఎం జిల్లా నాయకులు లింగరాజు అన్నారు.ఈ క్లాసులకు పి.రామకృష్ణ ప్రిన్సిపల్ గా వ్యవహరించగా,సిపిఎంజిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు డి.ఎన్.వి.డి.ప్రసాద్, జి.రాజు, కె.శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎస్ మహంకాళి పాల్గొన్నారు.

## ఉండి సంత మార్కెట్ పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఉండి,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం ఉండి సంత మార్కెట్ సందర్శించి మార్కెట్ వ రి న రా ల ను పరిశీలిం చారు. అనంతరం కూర గాయలు, ఆకు కూరలు అమ్మే రైతులను ధరలు అడిగి తెలుసుకున్నారు. రైతులు కూరగాయలు ఏ ప్రాంతం నుండి తీసుకువచ్చి అమ్ముతున్నారు, అమ్మకాలు ఎలా ఉన్నాయి గిట్టుబాటు అవుతోందా లేదా అడిగి తెలుసుకున్నారు. అమ్మకాలు బాగానే ఉన్నాయని రైతులు తెలిపారు. తదుపరి ఆకుకూరలు, పువ్వులు అమ్మే రైతులతో మాట్లాడి ఆకుకూరల సాగు వివరాలు, అమ్మకం గురించి అడిగి తెలుసుకున్నారు. సమీప ప్రాంతాలలో కొనుగోలు చేసే సంతలో అమ్ముకుని జీవనోపాధి పొందుతున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విత్తనాలు అమ్మే దుకాణం నుండి చిక్కుడు విత్తనాలను కొనుగోలు చేశారు. జిల్లా కలెక్టర్ వెంట తహాసిల్దార్ కె.నాగార్జున, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయరాజు, తదితరులు ఉన్నారు.

## 26న ఉమ్మడి పశ్చిమ గోదావరి జెడ్పి స్థాయీ సంఘం సమావేశాలు


**ఏలూరు,మేజంన్యూస్ :** ఈనెల 26న ఉమ్మడి పశ్చిమగోదావరి జెడ్పిస్థాయీ సంఘం సమావేశాలు జిల్లా ప్రజాపరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు జెడ్పి సిఇఓ శ్రీహరి తెలిపారు. ఈనెల 26 వ తేదీ గురువారం ఉదయం 10:30 గంటలకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాపరిషత్ యొక్క 1 నుండి 7 వరకు గల స్థాయీ సంఘం సమావేశాలు జిల్లా ప్రజాపరిషత్తు కార్యాలయం యందు నిర్వహించబడునని తెలిపారు.సదరు సదరు సమావేశాలకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని గౌరవ మంత్రివర్యులు ,పార్లమెంటు సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, జెడ్పిటిసిలు, ఏలూరు,పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలోని అధికారులు అందరూ హాజరవుతారని తెలిపారు.

# ఉద్యోగుల పక్షపాత ప్రభుత్వం : ఎమ్మెల్యే చంటి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఇటు ప్రభుత్వానికి, అటు ప్రజలకు వారథులుగా నిలుస్తూ అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలయ్యేందుకు పాటుపడుతోన్న సచివాలయాల ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వమెప్పుడూ సానుకూల దృక్పథాన్నే కనపరుస్తూ వచ్చిందని ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. అందుకు తగ్గట్టుగానే ఈ ఏడాదికాలంలో కూటమి పాలనలో,,, ప్రభుత్వం ఉద్యోగులపక్షపాత నిర్ణయాలనెన్నింటినో అమలుచేస్తూ వచ్చిందని స్పష్టం చేశారు. వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీ ప్రక్రియలో కూటమి ప్రభుత్వం సడలింపునిచ్చింది. దీనికి సంబంధించి సోమవారం జిఓ ఎంఎస్ నెంబరు 6ను విడుదల చేసింది. ఇంతకుముందు గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీకి సొంత మండలాన్నిపరిగణనలోకి తీసుకోవాలని మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం, మున్సిపల్ కమిషనర్ల నుంచి వచ్చిన వినతుల మేరకు పట్టణ ప్రాంతాల్లోని వార్డు సచివాలయ ఉద్యోగులకు సొంతవార్డు కాకుండా అదే పట్టణ పరిధిలోని ఇతర వార్డుల్లోకి బదిలీలు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ సవరణలతో సంతోషం వ్యక్తం చేసిన ఏలూరు పరిధిలోని వార్డు సచివాలయాల్లో విధులు నిర్వహిస్తోన్న ఉద్యోగులు,కృతజ్ఞతాపూర్వకంగా ఎమ్మెల్యే బడేటి చంటిని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి కూటమి ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాత ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన అనేక నిర్ణయాలను ఈ ఏడాదికాలంలో అమలు చేసినట్లు చెప్పిన ఆయన, సంక్షేమ పథకాల అమలును మరింత సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా శ్రద్దవహించాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఉమ్మడి జిల్లా రీజనల్ కో - ఆర్డినేటర్, సచివాలయ ఉద్యోగుల జేఏసి ఛైర్మన్ జీ.వి.ఎస్ శ్రీనివాస్, జేఏసి జనరల్ సెక్రెటరీ దుర్గాప్రసాద్, ట్రెజరర్ రెడ్డి చైతన్య, ప్రసన్న, సునీత, అబ్రహాం, హర్ష, జ్యోతి, షాహిద్ తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.



## ఇందిరా దేవికి నివాళులర్పించిన రాయల్ క్లబ్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలోనూ, నియోజకవర్గంలోనూ తాళ్లూరి ఇందిరా దేవి క్రియాశీలక పాత్ర పోషించారని, రాజకీయాలలోతారతమ్యం లేకుండా అందరికీ సేవలందించారని రాయల్ క్లబ్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మునుకోటి వెంకటేశ్వర రావు, పోలిశెట్టి గణేశ్వరరావు అన్నారు. మంగళవారం ఇందిరా దేవి వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలుపెరుగని రాజకీ యాలు చేయటంలో ఇందిరావిని గుర్తుంచుకోవాలన్నారు. వారి కుటుంబీకులను కలిసి వారు చేసిన ఎన్నో ఎన్నో మంచి కార్యక్రమాల గురించి జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ క్లబ్ సెక్రెటరీ ఆరేటి మృత్యుంజయరావు ట్రెజరర్ వినుకొండ నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది బదిలీలపై వెసులుబాటు కల్పించాలి



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది బదిలీలపై వెసులుబాటు కల్పించాలని కోరుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతిపత్రం సమర్పించినట్లు ఇరగవరం తాలూకా ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు ఎన్.రామకృష్ణ చెప్పారు. సచివాలయ సిబ్బంది బదిలీలలో స్థానిక మండలంలో పనిచేయుటకు అవకాశం ఇచ్చేలా సిఫార్సు చేయాలని కోరారు. రేషనలైజేషన్ పారదర్శకంగా అమలుచేయాలని కోరారు. మిగులు సిబ్బందికి స్పష్టమైన విధివిదానాలు జారుచేయాలని కోరుతూ ఎపిజిఇఎ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎపిజిఇఎ అసోసియేషన్ సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసం శక్తియాప్ :

### సిఐ సుబ్బారావు,ఎస్ఐ క్రాంతి ప్రియ



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో మహిళా భద్రత కోసం శక్తి దళం సభ్యులు స్కూల్‌లు కాలేజీల వద్ద గస్తీ తిరుగుతూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించినారు జిల్లాఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ఎం.సుబ్బారావు,మహిళాఎస్సైక్రాంతిప్రియ ఆధ్వర్యంలో శక్తి దళం సభ్యులు ప్రత్యేక గస్తీ నిర్వహించారు. టౌన్ వ్యాప్తంగా మహిళల, బాలికల, వృద్ధుల భద్రత కోసం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శక్తి టోల్ ఫ్రీ నెంబర్ 7993485111ను పరిచయంచేస్తూ,అత్యవసర సమయంలో సహాయానికి ఎలావినియోగించు కోవాలో ప్రజలకు తెలియ చేశారు.సైబర్ నేరాలు, సోషల్ మీడియా మోసాలు, మహిళలపై వేధింపులు, ఆత్మరక్షణ పద్ధతులు వంటిఅంశాలపైఅభయ వాహనం ద్వారాఅవగాహన కల్పించారు. పాఠశాలలు, కళాశాలల వద్ద ఆకతాయిల చెడు ప్రవర్తన నివారణకు గస్తీ నిర్వహించి బాలికలతో భద్రతపైచర్చించి ప్రోత్సహించారు. వృద్ధులు, బాలికలు, మహిళలు అజాగ్రత్తగా ఉండకుండా, అనుమానాస్పద వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజల కోసం ముఖ్యమైన టోల్ ఫ్రీ నెంబర్ లు112 -అత్యవసర పరిస్థితుల్లో 1930 - సైబర్ నేరాల నివారణ కొరకు 1098 - బాల్య వివాహాలు,బాలల హక్కుల కోసం9550351100 - ఏలూరు జిల్లా వాట్సాప్ హెల్ప్‌లైన్ (అసాంఘిక కార్యకలాపాల సమాచారం కోసం)ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

# డాక్టర్ ఎమ్.ఆర్ రాజుకు నివాళులర్పించిన జేసి రాహుల్

## - పద్మశ్రీ పురస్కార గ్రహీతకు పలువురి నివాళులు




**భీమవరం,మేజర్‌న్యూస్** : పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ ఎం.ఆర్ రాజు పార్థివ దేహానికి మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. డాక్టర్ ఎం.ఆర్ రాజు మంగళవారం తెల్లవారుజామున కాలంచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ చేసిన డాక్టర్ ఎం.ఆర్ రాజు స్వామి జ్ఞానానంద శిష్యులు కూడా, అమెరికాలోని లాస్ ఆల్మాస్ డిఫెన్స్ లేబరేటరీలో శాస్త్రవేత్తగా పనిచేశారు. అనంతరం భారతదేశంలో గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను అందించే లక్ష్యంతో మాతృభూమికి తిరిగివచ్చి పెద అమిరంలో మహాత్మా గాంధీ ట్రస్ట్ ఏర్పాటు చేసి క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు సేవలు అందించారు. డాక్టర్ ఎం.ఆర్ రాజు సేవలు గుర్తించి ఆనాటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం 2006వ సంవత్సరంలో పెదఆమిరంలోని మహాత్మా గాంధీ మెమోరియల్ ట్రస్ట్ సందర్శించి డాక్టర్ ఎం.ఆర్ రాజు సేవలను కొనియాడారు. అటామిక్ ఎనర్జీ కమిషన్ చైర్మన్ డాక్టర్.అనిల్ కాకోద్కర్ కూడా మహాత్మా గాంధీ మెమోరియల్ ట్రస్ట్‌ను సందర్శించి ఎమ్.ఆర్‌రాజు సేవలను అభినందించారు. డాక్టర్ ఎమ్మార్ రాజు సేవలకు గాను భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రకటించింది.ఆనాటిరాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా 2013లో పద్మశ్రీ పురస్కారమును డాక్టర్ ఎంఆర్ రాజు అందుకున్నారు.పలువురు పేద విద్యార్థులకు ధన సహాయము చేసేవారు. డాక్టర్ ఎం.ఆర్ రాజులోని గాంధీభావాలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి, గాంధీ స్మారక నిధిలు 2024వ సంవత్సరమున మహాత్మా గాంధీ శాంతి పురస్కారం అందించారు. డాక్టర్ ఎం.ఆర్ రాజు మరణ వార్తను తెలుసుకొని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘు రామకృష్ణంరాజు,పాలకొల్లు మాజీ శాసనసభ్యులు డాక్టర్.త్సవటపల్లి సత్యనారాయణమూర్తి (బాబ్జీ)లు ఎమ్.ఆర్ రాజు గృహానికి వెళ్లి ఆయన పార్థీవ దేహమునకు నివాళులర్పించి,కుటుంబ సభ్యులు సాయి, కుమారులు మంతెన రామ్ కుమార్ రాజు, దంతులూరి రంగరాజు తదితరులకు తమ సంతాపాన్ని తెలియజేశారు.సర్వోదయ మండలి నాయకులు ఇందుకూరి ప్రసాద్ రాజు, శశి స్కూల్ మురళి, రాయప్రోలు భగవాన్, పేరిచర్ల లక్ష్మణ వర్మ, డిఎన్ఆర్ నాగరాజు, గోకరాజు పెదబాబు, చినబాబు, పద్మావతి వెంకటేశ్వర దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ముదునూరి సత్యనారాయణ రాజు, దండు వెంకట కృష్ణంరాజు తదితరులు డాక్టర్ ఎం. ఆర్ రాజుకు నివాళులర్పించారు.

# సచివాలయాల ఉద్యోగులు ఇతర మున్సిపాలిటీలకు బదిలీ నిలిపివేత




**ఏలూరు,మేజర్ న్యూస్** : ఏలూరు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వార్డ్ సచివాలయాల్లో పనిచేస్తున్న సెక్రెటరీలు ఇటీవల వారికి సంబంధించిన బదలీల మార్గదర్శకాలలో ఇతర మున్సిపాలిటీ లకు బదిలీలు చేయాలన్న నిబంధనలు తొలగించి అదే మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపాలిటీ లలో ఉన్న వార్డ్ లకు బదలీ చేయాలని ఏపీ ఎన్జీజివోస్ అసోసియేషన్‌కి చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర నాయకత్వం అధ్యక్షుడు అలపర్తి విద్యా సాగర్ ప్రధాన కార్యదర్శి డివి రమణ చొరవ చూపారని సంబంధిత మంత్రి, అధికారులు దృష్టికి తీసుకొచ్చిన వెంటనే స్పందించిన ప్రభుత్వం మున్సిపాలిటీ పరిధిలోనే సెక్రెటరీలను బదలీ చేయాలని నిన్న ఉత్తర్వులు జారీచేశారు.ఈ సందర్భంగా కృతజ్ఞతా పూర్వకంగా ఏలూరు వార్డ్ సెక్రెటరీల బృందం వచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్ష్యులు చోడగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పడనప్పటి నుంచి రాష్ట్రంలో ఉన్న సుమారు ఒక లక్షా ఇరవైదు వేల మంది తరపున గత ప్రభుత్వం నుంచి పోరాటం చేసి వీరందరికీ ప్రొబేషన్ డిక్లరేషన్ చేయంచి నేటి వరకు ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ వీరి పక్షాన నిలబడిందని తెలుపుతూ ఎన్జీజివోస్ సభ్యత్వం తీసుకోవాలని సూచించారు.

# ఎస్సి కమీషన్ చైర్మన్ జవహర్‌తో టిడిపి నేత 'కొండపల్లి' భేటీ



**టి,నర్సాపురం మేజర్‌న్యూస్** : రాష్ట్ర ఎస్సి కమీషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌ని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి కలుసుకున్నారు. విజయవాడలోని కమీషన్ కార్యాలయంలో కలిసి గత వైసిపి ప్రభుత్వంలో దళితుల భూములను చాలాచోట్ల దౌర్జన్యంగా అక్రమించుకున్నారని వివరించారు. అధికార బలంతో దళితులను భయబ్రాంతులకు గురిచేసారని, అటువంటి వారందరికీ కమీషన్ ద్వారా కూటమి ప్రభుత్వంలో న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా చైర్మన్ జవహర్ ఇలాంటి విషయాలు తమ దృష్టికి వచ్చాయని, బాధితులందరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# స్వచ్ఛందంగా రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టిన జనసైనికులు



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్** : పేరుకు మాత్రం టీ నర్సాపురం మండల కేంద్రం. కానీ ఎక్కడ చూసినా గుంతల రోడ్డు. చిన్నపాటి వర్షం వస్తే చాలు ప్రధాన రహదారి మోకాళ్ళ లోతు నీటి రోడ్లు దర్శనం ఇస్తూ ఉంటాయి. ఇక్కడ పరిస్థితి చూసి స్వయంగా జన సేన పార్టీ నాయకు లు మంగళవారం టి. నర్సాపురం ప్రధాన సెంటర్ దగ్గర నుంచి సినిమా హాల్ రోడ్డు, ఆంధ్ర బ్యాంకు వద్ద రోడ్ లో ఏర్పడిన పెద్ద, పెద్ద గుంతలను పూడ్చారు. సుమారు 30 ట్రిప్పులు రాతి మొరం పోసి స్వయంగా పారలతో గుంతలు పూడ్చి శభాష్ అనిపించుకున్నారు టి.నరసాపురం గ్రామస్తులు తోపాటు, వాహనదారులు జన సైనికులు చేసిన సేవను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు పాలేటి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో జనసేన పార్టీ ఎప్పుడు ముందుంటుందని, కూటమి ప్రభుత్వం వలనే త్వరలో టి.నర్సాపురం గ్రామంలో గల లింక్ రోడ్లన్నీ కూడా సిసి రోడ్లు గా మార్చి,అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే రోడ్ల కు నిధులు మంజూరు అయ్యాయని కొన్ని కారణాల వల్ల సిసి రోడ్లు నిర్మాణం పనులు ఆగాయని, వాటిని త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా ముందస్తుగా టి.నర్సాపురం గ్రామంలో ప్రధానంగా ఎప్పటినుంచో ఉన్న డ్రైనేజీ సమస్యను త్వరలో పూర్తి చేస్తామని, రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చుటానికి పుట్టాల రామకృష్ణ జెసిబి ని పంపించి ఎంతో సహకరించారని పాలేటి సత్యనారాయణ వివరించారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి నవీన్,కొరివి శ్రీకాంత్,బైగాని చందు,పలగాని పోతురాజు, పబ్బు చెయ్యిరాజు జనసేన అభిమానులు ఉన్నారు.

# రూ.21,262 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక విడుదల

## - వ్యవసాయానికి రూ.13,845 కోట్లు కేటాయింపు వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి




**ఏలూరు,మేజర్‌న్యూస్** : ఏలూరు జిల్లాలో 2025-26 అర్దిక సంవత్సరానికి సంబంధించి రూ.21,262 కోట్లతో వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విడుదల చేశారు. మంగళవారం స్ధానిక కలెక్టరేట్ లో జిల్లా స్ధాయి బ్యాంకర్ల సమావేశంలో 2025-26 సంవత్సరం వార్షిక రుణ ప్రణాళికను విడుదలచేస్తూ గతంకన్నా 3 వేల కోట్ల రూపాయలు అధనంగా వార్షిక రుణ ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. వార్షిక రుణ ప్రణాళికలోరూ.13,845కోట్లతో ప్రాధాన్యతనివ్వడం జరిగిందన్నారు. ప్రాధాన్యత రంగాలకు రూ.18,243 కోట్లు, ప్రాధాన్యత రంగాలకు రూ. 3,018 కోట్లు, కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో వ్యవసాయ స్వల్పకాలిక రుణాల కింద రూ.8,396 కోట్లు,వ్యవసాయ టరమ్ లోన్స్ (వ్యవసాయ అనుబంధ రంగాలు) కింద రూ.4,338 కోట్లు,వ్యవసాయ మౌలిక సదుపాయలకు రూ. 1,111 కోట్లు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు రూ.3,343 కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగానికి రూ. 1,055 కోట్లు, వార్షిక రుణ ప్రణాళికలో పొందుపర్చారు. గత ఏడాది వార్షిక రుణ ప్రణాళికలో రూ.18,256 కోట్లకు గాను రూ. 21,816 కోట్లతో 119శాతం లక్ష్యాన్ని సాధించారు. సమావేశంలో యూనియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ ఎన్.శ్రీనివాసరావు, ఆర్బిఐ ఎజిఎం అబిషేక్ రాజ్, ఎల్ డిఎం డి. నీలాద్రి, నాబార్డు డిడిఎం పి.అనీల్ కాంత్, డిఆర్ డిఏ పిడి ఆర్. విజయరాజు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి ఎం. ముక్కంటి, జెడ్పి సిఇఓ శ్రీహరి, పశుసంవర్ధక శాఖ జెడి గోవిందరాజులు, జిల్లా ఉధ్యానశాఖ అధికారి ఎస్.రామ్మోహన్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం.హబీబ్ భాషా,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, బి.సి.కార్పోరేషన్ ఈడి ఎన్. పుష్పలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల జిల్లా కో ఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సర్వే ఎంతో కీలకం

## - పరిశుభ్రత,పారిశుద్ధ్యాన్ని ప్రోత్సహించేందుకు కృషి



**ఏలూరు,మేజర్‌న్యూస్** : గ్రామీణ ప్రాంతాలలో పరిశుభ్రత,పారిశుధ్యన్ని ప్రోత్సహించేందుకు చేస్తున్న ప్రయత్నాలలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సర్వే ఎంతో కీలకమని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు.స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సర్వే నిర్వహణ తీరుపై మంగళ వారం జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, యంపిడివో లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు,తదితరులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సంబంధిత సర్వే టీమ్ లు జిల్లాకు చేరుకునేనాటికి అన్ని గ్రామాలలో తమ పరిధిలో పారిశుధ్యం లోపించకుండా చూడాలని,ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. గ్రామాల్లో మరుగుదొడ్లు లభ్యత, వాటి వినియోగం,వ్యర్ధాలు నిర్వహణ పద్ధతులు,మొత్తం పరిశుభ్రతతో సహా పారిశుద్ధ్య పరిస్థితిని స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ సర్వే టీమ్ అంచనా వేస్తుందన్నారు.

అదే విధంగా జిల్లాలో ప్రజలంతా తమ గ్రామాలు,మండలం ,జిల్లాలో నిర్వహించే ఈ సర్వేలో పాల్గొని తమ వంతు ప్రజాభిప్రాయాన్ని యస్‌యస్‌జి 2025 యాప్ ద్వారా అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి కోరారు.సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.